క్లుప్తంగా

శంకర్‌నాయక్‌కు సన్మానం



శంకర్‌నాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్‌: క్రమశిక్షణ గల కార్యకర్తగా విధేయతతో పనిచేసినందుకు కాంగ్రెస్‌ పార్టీ తనకు తగిన గుర్తింపు ఇచ్చిందని డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ అన్నారు. ఆల్‌ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్‌ మాట్లాడుతూ కాంగ్రెస్‌ పార్టీ సామాజిక న్యాయాన్ని పాటించి అణగారిన వర్గానికి చెందిన తనను ఈ స్థాయికి తీసుకువచ్చిందని అన్నారు. తనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన తోటి గిరిజనులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌నాయక్‌, భగవాన్‌ నాయక్‌, లావుడియా హేమానాయక్‌, లకావత్‌ రవినాయక్‌, రమావత్‌ నాగార్జున, కేతావత్‌ నరసింహ, కేలావత్‌ నగేష్‌, ఎం సురేందర్‌, మునినాయక్‌ పాల్గొన్నారు.

క్రికెట్‌ కిట్‌ అందజేత



క్రికెట్‌ కిట్‌ అందజేస్తున్న కల్యాణ్‌రామ్‌

నకిరేకల్‌: దేవరకొండ మండలం కట్టెకొమ్ము తండాకు చెందిన అండర్‌-12 క్రికెట్‌ క్రీడాకారుడు నేనావత్‌ హర్షితవర్ధిని రాథోడ్‌కు నకిరేకల్‌ మండలం పాలెం గ్రామంలో బుధవారం రూ.36,500 విలువ చేసే ప్రొఫెషనల్‌ క్రికెట్‌ కిట్‌ను బెటర్‌ టుమారో ఫౌండేషన్‌ చైర్మన్‌ కల్యాణ్‌రామ్‌ కిరణ్మయి దంపతులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్‌ సభ్యులు కిరణ్‌కుమార్‌, గాదె వెంకట్‌ రెడ్డి, విజయ్‌కుమార్‌ రెడ్డి, చంద్రారెడ్డి, ముదిరెడ్డి నిరంజనరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రావు, సట్టు గోపి, గాదె రవీందర్‌రెడ్డి, నాగభూషణాచారి, శ్రీనివాస్‌, అంజలి, నీరజ, రజని,, జ్యోత్స్న పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌ మృతికి డీఎస్పీ సంతాపం



నివాళులర్పిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

కనగల్‌: విధి నిర్వహణలో కనగల్‌ హెడ్‌కానిస్టేబుల్‌ బొల్లెపల్లి సైదులు మృతిచెందడం బాధాకరమని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. బుధవారం సైదులు మృతదేహాన్ని డీఎస్పీ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని అన్నారు. నివాళులర్పించినవారిలో సీఐ ఆదిరెడ్డి, ఎస్‌ఐ విష్ణుమూర్తి మాజీ జెడ్పీటీసీ నర్సింగ్‌ శ్రీనివాస్‌గౌడ్‌ ఉన్నారు.

ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా యాదయ్య



యాదయ్యను సన్మానిస్తున్న ఉద్యోగులు

చిట్యాల: గుండ్రాంపల్లి గ్రామ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రెడపాక యాదయ్యను బుధవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి గరిషే అంజయ్య, కోశాధికారి పి.వెంకటేశం, కార్యదర్శి డి.శివలింగం, అసోసియేట్‌ ప్రెసిడెంట్‌ వై.జగదీశ్వరచారి, సభ్యుడు శ్రీను పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న ఆయుష్మాన్‌ ఆరోగ్య సిబ్బంది

కట్టంగూర్‌ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని ఆయుష్‌ డిస్పెన్సరీ విభాగం వైద్యాధికారి ఊర్మిళ అన్నారు. బుధవారం కట్టంగూర్‌ మండలంలోని అయిటిపాముల గ్రామంలో ఆయుష్మాన్‌ ఆరోగ్య మందిర్‌ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యోగా ఫర్‌ వన్‌ ఎర్త్‌ వన్‌ హెల్త్‌ అనే నినాదంతో ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించారు. జూన్‌ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి ప్రణయ్‌, ఫార్మసిస్ట్‌ ఉమారాణి, సైదులు, యోగా ఇన్‌స్ట్రక్టర్‌ శరత్‌, నిర్మల, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

జనావాసాల్లో కోతుల బీభత్సం

- ఇళ్ల పైకప్పులు, పూల కుండీలు ధ్వంసం
- మహిళలను, పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వానరాలు
- బెంబేలెత్తుతున్న ప్రజలు



ఈ ఫొటోలో కనిపిస్తున్నది నకిరేకల్‌లోని సుందరయ్యనగర్‌ వాసి 70 ఏళ్ల వృద్ధుడు పుట్ట యల్లయ్య. ఇటీవల ఇంట్లోకి వచ్చిన కోతులను తరిమే క్రమంలో అవి మీదకు రావడంతో జారిపడి తొంటి ఎముక విరిగింది. శస్త్ర చికిత్స కోసం రూ.50 వేలకుపైనే ఖర్చు పెట్టాడు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. ఈ పరిస్థితి ఒక పుట్ట యల్లయ్యదే కాదు.. నకిరేకల్‌ పట్టణంలో ప్రతి కాలనీలో కోతుల సంచారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.



ఇంటి గోడలపై విచ్చలవిడిగా తిరుగుతున్న కోతులు



ఇంటి గేటు ఎదుట ఉన్న కోతులు

నకిరేకల్‌: నిత్యం జనావాసాల్లో వానర సైన్యం స్వైర విహారం చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నకిరేకల్‌ పట్టణంలో నెల రోజులుగా కోతులు బెడద మరింత తీవ్రంగా ఉంది. కోతులు గుంపులుగా సంచరిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఇళ్ల కప్పులపై ఎగురుతూ రేకులను పగులగొడుతున్నాయి. ఇంటి తలుపులు తీసి ఉంచితే ఇక అంతే సంగతులు.. ఇంట్లో ఉన్న సరుకులు మాయం కాక తప్పడం లేదు. ఇళ్లలోకి ప్రవేశించి పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వంట పాత్రలు, తినే పదార్థాలను ఎత్తుకెళ్తున్నాయి. పిల్లల్ని, మహిళల్ని గాయపరుస్తున్నాయి. కోతులకు భయపడి ఇళ్ల వద్ద గృహిణులు ఒంటరిగా ఉండాలంటే భయపడుతున్నారు. కోతులు పెంకులను పగులగొట్టడం, ఊడదీయడం వల్ల కురవని పెంకుటిల్లు ఒక్కటికూడా లేకుండా పోయింది. ఆర్థిక స్థోమత కలవారు పెంకులను తీసి రేకుల కప్పు వేసుకుంటున్నారు.

100కు పైనే కోతులు

నకిరేకల్‌ పట్టణంలోని 1, 11వ వార్డుల్లోని డాక్టర్స్‌ కాలనీ, సుందరయ్యనగర్‌తోపాటు ఇంకా పలు కాలనీల్లో సుమారు 100 పైనే కోతులు గుంపులుగా స్వైరవిహారం చేస్తూ ప్రజలను భయపెడుతున్నాయి. ఇంట్లో, పెరట్లో పెంచుకునే పండ్ల, పూల మొక్కలను, కుండీలను నాశనం చేస్తున్నాయి. ఇంటిపై ఉన్న కేబుల్‌ వైర్లను కూడా తెంపేస్తున్నాయి. తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారుల పరిస్థితి కూడా దారుణంగా ఉంది. కోతుల నివారణకు మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నకిరేకల్‌ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి



కోతుల ఆగడాలతో ఇంటి తలుపులు తీయలేకపోతున్నాం. ఇంటి తలుపులు తెరిస్తే చాలు ఇంట్లోకి ప్రవేశించి కూరగాయలు, పండ్లు ఇతర వస్తువులను తీసుకెళ్తున్నాయి. ఇంటి గేటు వద్ద ఉన్న లైట్లు, పూల కుండీలు పగులగొడుతున్నాయి. ఒంటిరిగా ఉన్న పిల్లల చేతుల్లోంచి తినుబండరాలను లాక్కెళ్తున్నాయి. కోతుల బెడద నివారణకు మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

–మిర్యాల గణేశ్‌, డాక్టర్స్‌ కాలనీ

శిశు మరణాలు తగ్గించడానికి కృషి చేయాలి

- కలెక్టర్‌ ఇలా త్రిపాఠి



మాట్లాడుతున్న కలెక్టర్‌ ఇలా త్రిపాఠి

నల్లగొండ: శిశు మరణాలు తగ్గించడానికి వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ, అనుబంధ శాఖలు కృషి చేయాలని కలెక్టర్‌ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం నల్లగొండలోని కలెక్టరేట్‌ సమావేశ మందిరంలో శిశు మరణాలపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్‌ మాట్లాడారు. ఒక శిశువుని కాపాడడం వల్ల ఒకరి జీవితాన్ని రక్షించిన వారమవుతామని అన్నారు. శిశు మరణాలను తగ్గించేందుకు మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువు పుట్టిన తర్వాత ఒక సంవత్సరం వరకు తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. శిశు మరణాలు సంభవించకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం తరఫున సహాయ, సహకారాలు అందిస్తామని కలెక్టర్‌ తెలిపారు. శిశు మరణాలు తగ్గించడంలో వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది బాధ్యత ఎక్కువగా ఉంటుందని కలెక్టర్‌ అన్నారు. గర్భిణులకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేసి మందులు ఇవ్వడంతోపాటు సూచనలు చేయాలన్నారు. భవిత కేంద్రాల ద్వారా మానసిక వైకల్యం కలిగిన పిల్లలకు అందించే సేవలపై కలెక్టర్‌ సమీక్షించారు. సుమారు 700 మంది పిల్లలు మానసిక వైకల్యంతో బాధపడుతున్నారన్నారు. జిల్లాలో ప్రతి మండలానికి ఒక భవిత కేంద్రాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఈ నెల 12 నుంచి జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్‌ రూపొందించి షెడ్యూల్‌ ప్రకారం ఆశా, అంగన్‌వాడీ, సైన్సు టీచర్లు పాఠశాలల్లోని విద్యార్థినులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నల్లగొండ, మిర్యాలగూడ డివిజన్లలో సంభవించిన శిశు మరణాలపై కలెక్టర్‌ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్‌ పుట్ల శ్రీనివాస్‌, డాక్టర్‌ మాత్రు నాయక్‌, డీఈఓ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం



నార్కట్‌పల్లి : నక్కలపల్లిలో మాట్లాడుతున్న ఆర్డీఓ



తిప్పర్తి: దరఖాస్తులను పరిశీలిస్తున్న తహసీల్దార్‌

నార్కట్‌పల్లి : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఆర్డీఓ యాణాల అశోక్‌రెడ్డి తెలిపారు. బుధవారం నార్కట్‌పల్లి మండలంలోని నక్కలపల్లి, చౌడంపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో 38 దరఖాస్తులు వచ్చాయి. నక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆర్డీఓ పాల్గొని దరఖాస్తులను పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్‌ ఎల్‌, వెంకటేశ్వరరావు, నాయబ్‌ తహసీల్దార్‌ ఆర్‌ .రామకృష్ణ, ఆర్‌ఐలు కేవీ తరుణ్‌, భవాని, సర్వేయర్‌ శ్రీనివాస్‌, జూనియర్‌ అసిస్టెంట్‌ జాల వెంకటయ్య తదితరులు ఉన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలంలోని అన్నెపర్తి, రసూల్‌పూర, చర్లపల్లిలో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రసూల్‌పూరలో 62, చర్లపల్లిలో 43, అన్నెపర్తిలో 29 వివిధ సమస్యలపై రైతులు దరఖాస్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్‌ హరిబాబు, డిప్యూటీ తహసీల్దార్‌ తబిత, ఆర్‌ఐలు ఎండీ. గౌస్‌, అక్తర్‌ అలీ తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌ : మండలంలోని రామచంద్రాపురం, ఎరసానిగూడెం గ్రామాల్లో బుధవారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రామచంద్రాపురంలో గ్రామంలో 70, ఎరసానిగూడెంలో 32 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తహసీల్దార్‌ ఫ్రాంక్లిన్‌ ఆల్‌బర్ట్‌ తెలిపారు. ఆర్‌ఐ ఎస్‌ కుమార్‌ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ప్రియదర్శిని, ఊర్మిళ, రవి, రఘు, సంతోష, స్వామి పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు

తిప్పర్తి: భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తిప్పర్తి తహసీల్దార్‌ పరుశురాం తెలిపారు. మామిడాల, రాజుపేట గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. మామిడాల గ్రామంలో 268, రాజుపేట గ్రామంలో 114 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్‌ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ ద్రోణార్జున సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిగూడ: భూ భారతి చట్టం అమలులో భాగంగా బుధవారం మండలంలోని కొండూరు, యరగండ్ల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కొండూరు గ్రామంలో 83, యరగండ్ల గ్రామంలో 113 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్‌ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో డీటీ కె.చంద్రశేఖర్‌, సీనియర్‌ అసిస్టెంట్‌ శ్రీనునాయక్‌, ఆర్‌ఐలు పాండురంగారెడ్డి, జహీరొద్దిన్‌ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెండోరోజు 61 దరఖాస్తులు

శాలిగౌరారం: మండలంలోని ఇటుకులపహాడ్‌, వద్దిపాముల గ్రామాలో బుధవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. ఆయా గ్రామాల్లో 61 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్‌ యాదగిరి తెలిపారు. ఇటుకులపహాడ్‌లో 56, వద్దిపాములలో 5 దరఖాస్తులు వచ్చాయన్నారు.

112 దరఖాస్తులు స్వీకరణ

చిట్యాల: మండలంలోని ఏపూరు, వనిపాకల గ్రామాల్లో బుధవారం అధికారులు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సుల్లో 112 దరఖాస్తులను అధికారులకు రైతులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో చిట్యాల తహసీల్దార్‌ జి.కృష్ణ నాయక్‌, డీటీ విజయ, రైతులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో 20 దరఖాస్తులు

చండూరు: మండలంలోని అంగడిపేట, శిర్దేపల్లి గ్రామాల్లో బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అంగడిపేటలో 9 దరఖాస్తులు, శిర్దేపల్లిలో 11 మంది రైతులు దరఖాస్తులు అందజేశారు. మంగళవారం 18 దరఖాస్తులు నమోదయ్యాయి. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్‌ కిరణ్మయి, డిప్యూటీ తహసీల్దార్‌ నిర్మల, ఆర్‌ఐలు మురళీకృష్ణ, శేఖర్‌, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌ రెడ్డి



పులిపలుపుల గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: అధికారులు నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చూడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచించారు. బుధవారం మార్నింగ్‌ వాక్‌లో భాగంగా పులిపలుపుల గ్రామంలోని వీధుల్లో కలియదిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఉదయాన్నే గ్రామాలకు చేరుకుని సిబ్బందితో నిత్యం వీధులు, మురికి కాల్వలు శుభ్రం చేయించాలన్నారు. అనంతరం తన సొంత డబ్బులతో బి వెల్లాంల ప్రాజెక్టు నుంచి పులిపలుపుల గ్రామ పెద్ద చెరువులోకి నీరు వచ్చేందుకు నిర్మించిన కాల్వ, చెరువు కట్ట పటిష్టతను పరిశీలించారు. అక్కడి నుంచి ఊకొండి గ్రామానికి వెళ్లి రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇరువురు యువకుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్‌ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవిముదిరాజ్‌, చండూరు మార్కెట్‌ చైర్మన్‌ దోటి నారాయణ, ఎంపీడీఓ విజయభాస్కర్‌, కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, యువజన కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, గోపగోని పాపయ్య, మాదగోని రాజేష్‌గౌడ్‌, ఆరేళ్ల సైదులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య..

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సూచించారు. పులిపలుపుల ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు బుధవారం బడిబాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ బీరేల్లిగూడెం గ్రామం నుంచి పులిపలుపుల గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యానికి అవసరమైన నగదు తానే అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కళావతి, ఉపాధ్యాయుడు యూసుఫ్‌పాష తదితరులు పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ

నకిరేకల్‌, నల్లగొండ టౌన్‌ : నకిరేకల్‌కు చెందిన మిర్యాల వెంకటనర్సమ్మ (83) అనే వృద్ధురాలు మృతి చెందింది. ఆమె కొడుకు సత్యనారాయణ అనుమతితో లయన్స్‌ క్లబ్‌ ఆఫ్‌ నకిరేకల్‌ ప్రతినిధులు రాంమోహన్‌, రేపాల సతీష్‌, డాక్టర్‌ పుల్లారావులు బుధవారం నర్సమ్మ మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చి నేత్రాలను సేకరించారు. ఐడొనేషన్‌ సెంటర్‌ కోఆర్డినేటర్‌ చంద్రశేఖర్‌, బచ్చలకూరి జాని, సలీం, రాము, వెంకన్న, సాయి, లయన్స్‌ క్లబ్‌ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి మహాకుంభాభిషేకం



శ్రీపార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం

చిట్యాల: మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాకుంభాభిషేకం ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. గురువారం ఆలయంలో మహా గణపతి పూజ, స్వస్తి పుణ్యావాచనం, అఖండ దీపారాధన, రక్షా బంధనం, ఋత్వికరణం, దీక్షాధారణ, గో పూజ, యాగశాల ప్రవేశం, మంటపారాధన, మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రారంభ పూజ కార్యక్రమాల్లో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ నిర్మాణ దాతలు కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి కోరారు.

కంఠమహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు



నకిరేకల్‌: చందుపట్లలో కంఠమహేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్‌: మండలంలోని చందుపట్ల గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం నకిరేకల్‌ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌ రావు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌ కొప్పు నర్సయ్యగౌడ్‌, పుట్ట సత్యనారాయణ, నర్సింగ్‌ సోమేశ్వర్‌, వెంకటేషం, కొప్పు సత్తయ్య, కోటగిరి సత్తయ్య, పుట్ట జానయ్య, కొల్లు నాగయ్య, నర్స య్య, పసూనూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ ప్లాంట్‌ ప్రారంభం

నకిరేకల్‌ మండలంలోని నర్సింహాపురం గ్రామంలో నావీ ఉద్యోగి మారెడ్డి సందీప్‌రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన వాటర్‌ ప్లాంట్‌ను బుధవారం నకిరేకల్‌ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌ రావు, మాజీ సర్పంచ్‌ పవన్‌రెడ్డి, సందీప్‌రెడ్డి తండ్రి మారెడ్డి లింగారెడ్డి, కాంగ్రెస్‌ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైవేపై అదనంగా రెండు అండర్‌పాస్‌లు

చిట్యాల: పట్టణంలోని అరవై ఐదో నంబరు జాతీయ రహదారిపై పోలీస్‌స్టేషన్‌ ఎదురుగా జంక్షన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్లైఓవర్‌ బ్రిడ్జి (మట్టికట్టతో కూడిన బ్రిడ్జి) నిర్మాణ పనులను ఇటీవల ప్రారంభించారు. ఈ పనులకు కేంద్ర ప్రభుత్వం సుమారు నలభై ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ప్లైఓవర్‌ నిర్మాణంలో భాగంగా చిట్యాల పట్టణంలో పోలీస్‌స్టేషన్‌ ఎదురుగా భారీ వాహనాలు వెళ్లేందుకు వీలుగా అండర్‌పాస్‌ ఏర్పాటు చేస్తున్నారు. అయితే ప్రస్తుతం నిర్మిస్తున్న అండర్‌పాస్‌తోపాటు పట్టణ ప్రజల రాకపోకలకు వీలుగా మరో రెండుచోట్ల అండర్‌ పాస్‌లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఇటీవల అఖిల పక్ష నాయకులు పోరాటాన్ని ప్రారంభించారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్‌ ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రాలు కూడా అందజేశారు. స్పందించిన నేషనల్‌ హైవే అధికారులు మరో రెండుచోట్ల అండర్‌ పాస్‌లు ఏర్పాటు చేసేందుకుగాను సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. దీంతో అండర్‌ పాస్‌ ఏర్పాటు చేయనున్న ప్రాంతాల వద్ద మార్కింగ్‌ చేశారు. త్వరలోనే రెండుచోట్ల అండర్‌ పాస్‌ల నిర్మాణ పనులను కాంట్రాక్టర్‌ ప్రారంభించనున్నారు.

అండర్‌ పాస్‌ ఏర్పాటు ప్రాంతాల పరిశీలన.

చిట్యాల పట్టణంలో హైవేపై బస్‌స్టేషన్‌ ఎదురుగా, జెడ్పీహెచ్‌ఎస్‌ ఎదురుగా అండర్‌పాస్‌ నిర్మించనున్న ప్రాంతాలను బుధవారం బీజేపీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్‌ మాట్లాడుతూ పదకొండు ఫీట్ల వెడల్పుతో రెండు అండర్‌ పాస్‌లు నిర్మించనున్నట్లు ఇంజనీరింగ్‌ అధికారి ప్రవీణ్‌ తెలిపారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు జయారపు రామకృష్ణ, కందాటి చంద్రారెడ్డి, అమరోజు కిట్టు పాల్గొన్నారు.

ఘనంగా కాటమయ్య బోనాలు



బోనాలు తీసుకెళ్తున్న గ్రామస్తులు

నకిరేకల్‌: మండలంలోని చందుపట్ల గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి కల్యాణ మహోత్సవాలు బుధవారం కొనసాగాయి. మహిళలు ప్రదర్శనగా వెళ్లి గ్రామ శివారులో ఉన్న శ్రీకంఠ మహేశ్వర, ఎల్లమ్మ, వనమైసమ్మ దేవతలకు బోనాలు సమర్పించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



శాలిగౌరారం : ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు



నకిరేకల్‌: అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

శాలిగౌరారం: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్‌ యూటీఎఫ్‌ మండల అధ్యక్షుడు రాగి రాకేశ్‌కుమార్‌ అన్నారు. టీఎస్‌ యూటీఎఫ్‌ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పెర్కకొండారం, మాధారంకలాన్‌, అంబారిపేట గ్రామాల్లో జీపుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌ యూటీఎఫ్‌ మండల ప్రధాన కార్యదర్శి కడేరు రవికుమార్‌, కోశాధికారి చినేని కిశోర్‌, పుణ్యమూర్తి, జయసాగర్‌, చిత్తలూరి సత్యనారాయణ, రఫి, శంకర్‌, చక్రపాణి పాల్గొన్నారు.

టీఎస్‌ యూటీఎఫ్‌ ఆధ్వర్యంలో ప్రచార జాత

నకిరేకల్‌: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ పెంచడమే లక్ష్యంగా టీఎస్‌ యూటీఎఫ్‌ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత బుధవారం నకిరేకల్‌ మండలంలోని వల్లాభాపురం, నోముల, పాలెం, తాటికల్‌, నర్సింహాపురం, మంగళపల్లి గోరెంకలపల్లి, మర్రు, చందుపట్ల గ్రామాల్లో కొనసాగింది. కార్యక్రమంలో టీఎస్‌ యూటీఎఫ్‌ మండల అధ్యక్ష, కార్యదర్శులు తాటిపాముల నర్సింహమూర్తి, కె.శ్రీనివాస్‌, పండుగ తిరుమలయ్య, హరికృష్ణ, మల్లేష్‌ పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

నాంపల్లి: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని యూటీఎఫ్‌ మండల అధ్యక్షుడు జింకల సత్యనారాయణ అన్నారు. బుధవారం యూటీఎఫ్‌ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచార జాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌ ప్రధాన కార్యదర్శి కాస్పరాజు వెంకన్న, కొండమీది కృష్ణవేణి, రాసమల్ల శ్రవణ్‌, యాదయ్య, గాదెపాక సైదులు, రవి, వేలాద్రి, నర్సింహ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

రైతులకు తీరనున్న దారి కష్టాలు



రోడ్డును చదును చేస్తున్న డోజర్‌



తిప్పలమ్మ గూడెం నుంచి చెర్వుపల్లికి వెళ్లే రోడ్డు

తిప్పర్తి : మండలంలోని పలు గ్రామాల్లో పంట పొలాలకు వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వర్షం వస్తే రోడ్లు బురదమయంగా మారేవి. రోడ్డు గుంతలమయంగా ఉండడంతో రైతులు పంటలు కోసినప్పుడు ధాన్యం లోడ్‌ ట్రాక్టర్లు వెళ్లలేక బోల్తా పడేవి. వర్షాకాలంలో పొలాల వద్దకు వెళ్లాలంటే రైతులు ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని రైతులు స్థానిక నాయకుల ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి.. తన సొంత నిధులతో తిప్పలమ్మగూడెం నుంచి చెర్వుపల్లి శివారు వరకు, తిప్పలమ్మగూడెం నుంచి మార్కమ్మబండ వరకు మట్టి రోడ్లకు నిధులు మంజూరు చేశారు. వీటితోపాటు మరో నాలుగు లింక్‌ రోడ్ల పనులు పూర్తి చేశారు. వ్యవసాయ పొలాలక వెళ్లే మొత్తం ఆరు రోడ్ల పనులు పూర్తికావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దారి లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం



పొలాలకు వెళ్లడానికి దారి సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాం. ధాన్యంలోడ్‌లు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రైతుల పంట పొలాలకు వెళ్లే రోడ్డు వేశారు.

– గోలి సత్తిరెడ్డి, రైతు, తిప్పలమ్మగూడెం

జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలి

నల్లగొండ టూటౌన్‌: ప్రింట్‌, ఎలక్ట్రానిక్‌ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని కోరుతూ బుధవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో డీఈఓ భిక్షపతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఏదేని పాఠశాల యాజమాన్యం అమలు చేయకుంటే తన దృష్టికి తేవాలన్నారు. దీనికి సంబంధించి ప్రొసీడింగ్‌ జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్‌ క్లబ్‌ జిల్లా అధ్యక్షుడు మాదరి యాదగిరి, పులిమామిడి మహేందర్‌రెడ్డి, ప్రెస్‌ క్లబ్‌ పట్టణ అధ్యక్షుడు ఎర్రడ్ల చంద్రశేఖర్‌రెడ్డి, సోమ చంద్రశేఖర్‌, యాదయ్య, గంగాధర్‌, వెంకటేశ్వర్లు, దశరథ, రాంప్రసాద్‌, రమేష్‌, అంజయ్య, అశోక్‌ ఉన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

మునుగోడు : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మునుగోడు మండల వ్యవసాయ అధికారి ఎస్‌.పద్మజ అన్నారు. మునుగోడులో బుధవారం నిర్వహించిన డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు తప్పకుండా రశీదు ఇవ్వాలని, నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని సూచించారు. అనంతరం మండలంలోని పలివెల, ఊకొండి గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. రైతులు ఎరువులు, విత్తనాలు కొనేముందు ప్రభుత్వ అనుమతి, కంపెనీ పేర్లు ఉన్న విత్తనాలను మాత్రమే కొనాలన్నారు. రైతులకు ఎలాంటి సందేహం ఉన్నా వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నకిరేకల్‌: వర్షకాలం నేపథ్యంలో ముందుస్తుగా లబ్ధిదారులకు మూడు నెలల రేషన్‌ సరుకులు ఒకే సారి ఇవ్వడాన్ని హర్షిస్తూ నకిరేకల్‌లో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నకిరేకల్‌ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్‌, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, నాయకులు బ్రహ్మదేవర రవిశంకర్‌, చినేని జాని, చనగాని రాములు, గుడుగుంట్ల సాయన్న, పందాల సైదులు, బోనగిరి వెంకటేశ్వర్లు, వంగూరి సైదులు, నారగోని వెంకటేశ్వర్లు, అప్పం అంజయ్య, పాలడుగు నగేష్‌, చందుపట్ల వేణుమాధవ్‌, కాడింగు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.